# ఇన్‌స్పిరేషన్

## డాక్టర్ షహనాజ్ బతుల్

**బో**లోరే పప్పీహరా పప్పీహరా.... బోలోరే పప్పీహరా పప్పీహరా...

ఎంత శ్రావ్యంగా ఉందీ గొంతుక. ఈ పాట పాడ్తున్న అమ్మాయి ఎవరు? ఆ పాట వినవస్తున్న వైపుకి చెవులు రిక్కించాను. నా కాళ్ళు అక్కడే ఆగిపోయాయి. పైనుండి వస్తోంది శబ్దం.

నడువలేని వ్యక్తి నడువ గలుగుతాడు.

నీరసించి ఉన్న వ్యక్తికి శక్తి వస్తుంది.

జంతువులు కూడ చెవులు రిక్కించి వింటాయి. పువ్వులు కూడ విచ్చుకుంటాయి.

సంగీతంలో అం త ... మహత్తు ఉంది. సంగీతం నా ప్రాణం. నా జీవితం. నా ఆధారం నానేస్తం.

నాబాధలు ఎవ్వరితోను చెప్పుకోలేక బాధపడ్తున్నప్పుడు నేను పాటలు పాడుకుంటూ ఉంటాను. అదే నాకు సాంత్వన కల్గిస్తుంది.

నాకు ఒక సంగీత కళాశాల ఉంది. అందులో నేను పాట పాడటం, వాయిద్యాలు వాయించటం నేర్పుతాను.

బాగా పాడగలిగే వాళ్ళని నేనెప్పుడూ ప్రోత్సహి స్తాను.


కళాశాల నుండి ఇప్పుడే తిరిగి వస్తున్నాను. నా ఇంటి గుమ్మం వరకు వెళ్ళకముందే ఈ సంగీతం నా కాళ్ళను ఆపేసింది.

పై వాటా ఖాళీగా ఉంది. బహుశా అందులో ఎవరో అద్దెకు వచ్చి, ఉండాలి. వాళ్ళ ఇంట్లో అమ్మాయి పాడ్తుందేమొ. ఇంత మంచి శ్రావ్యమైన గొంతుకను గలిగిన అమ్మాయిని చూడాలి.

పాట పూర్తయ్యింది. మళ్ళీ మరో పాట అందుకుంది. ఎలాగో మెల్లిగా కదిలి గుమ్మం ధాకా వచ్చాను. రాక తప్పదుకదా. ఈ సంగీతం నా ఆకల్ని కూడ చంపేసింది. అసలు వచ్చేముందు చాలా ఆకలిగా ఉంటుంది. యథాలాపంగా నా చెయ్యి కాలింగ్ బెల్ నొక్కింది.

శ్రీమతి తలుపు తీసింది. లోపలికి వెళ్ళి, కాళ్ళు కడుక్కొని వచ్చి, డైనింగ్ టేబిల్ ముందు కూర్చున్నాను. పైవాటాలోకి ఎవరైనా వచ్చారా? అడిగాను.

'ఆ ( వచ్చారు వాళ్లింట్లో ఒకమ్మాయి ఉంది. ప్రతిరోజు పాటలు పాడ్తుంది. వినలేక నా చెవులు చిల్లులు పడ్తున్నాయి!' అన్నది



నాకు అన్నం వడ్డిస్తూ.

'సంగీతాన్ని అర్థం చేసు కోడానికి అర్హత ఉండాలి.

విమర్శించడానికి అర్హత, ప్రోత్సహించడానికి మనసుఉండాలి. సంగీతం విలువ తెలిస్తేగా అను కున్నాను. దేవుడు విచిత్రాల్ని సృష్టిస్తాడు. రెండు భిన్నధృవాల్ని కలుపుతాడు.

నేను సంగీత పండితుడ్ని, నేను స్టేజీ మీద కచేరిలిస్తే, ప్రేక్షకులు మంత్ర ముగ్ధులై వింటారు. ఇంకా పాడమంటారు.

'సంగీతాన్ని నా జీవనాధారంగా ఎంచుకున్నాను. కాని నా శ్రీమతి రమ్యకి సంగీతమంటే అస్సలు ఇష్టం ఉండదు. అందుకే నేను ఇంట్లో పాడను. వాయించను నేను జీవితంతో రాజీపడి జీవిస్తు న్నాను. సంగీతంవల్ల నా బాధల్ని మర్చిపోగలు గుతున్నాను.

నా వివాహము నా ప్రమేయము లేకుండా జరిగిపోయింది. సంగీతంలో మునిగి ఉండే నేను పెళ్ళి గురించి ఆలోచించలేదు. అమ్మా, నాన్నలు పెళ్ళి ప్రస్తావన తెచ్చినప్పుడు ఒకప్రక్క భయంగా ఉండేది. ఎటువంటి భార్య దొరుకుతుందోనని.

ఆఖరికి ఒకరోజు నగలు చీరలు కావాలని, వేధించకుండా నేను ఇచ్చేదే స్వీకరించి, తృప్తిపడి మంచి అవగాహనగల, సంస్కారవంతురాలు, సర్దు కుపోయే మనస్తత్వం గల అమ్మాయి అయితే చాల న్నాను.

అమ్మా, నాన్నలు సంబంధం చూసారు. అమ్మాయి గురించి తెలుసుకోకుండా తాళికట్టే శాను.

ఏమిటండీ అలా ఆలోచిస్తూ కూర్చున్నారు. అంటూ రమ్య అడిగేసరికి ఈలోకంలో కొచ్చి, భోజనము ముగించి లేచాను.

పై వాటా వాళ్ళు వచ్చి రెండు నెలలైంది. కానీ ఇంతవరకు పాట పాడ్తున్న అమ్మాయిని చూడ లేదు. ఎప్పుడూ ఆ అమ్మాయి గొంతుకే నా చెవుల్లో గింగురుమంటుంది. రోజు రోజుకి ఆ అమ్మాయిని చూడాలన్న కోరిక బలపడసాగింది. దాదాపు ప్రతి రోజు ఏదో సమయంలో పాటలు పాడుతూ ఉంటుంది.

ఆ అమ్మాయి కాలేజీలో చదువుతోందని విన్నాను. కాలేజీకి వెళ్ళే సమయంలో, వచ్చే సమ యంలో కూడా నేను ఇంట్లో ఉండను.

నా కూతురు చిట్టికి పరిచయమైందట. చిట్టి మాటల్లో ఎక్కువగా పై ఆంటీ చోటు చేసుకుం టుంది. 'పై ఆంటీ పాటలు బాగా పాడ్తుంది. చాలా మంచిది. నాకు కథలు చెప్తుంది. నాతో ఆడ్తుంది' అంటూ చెప్తూ ఉంటే రమ్య చిట్టి వంక ఉరిమి చూస్తూ ఉంటుంది.

నాకు, ఆ అమ్మాయి గురించి తెలుసుకోవా లని, ఉన్నా రమ్య కోపాన్ని చూసి చిట్టి నేమి ప్రశ్నించను.

నేను ఈ మధ్య కొన్ని రోజులుగా చాలా బిజీగా ఉన్నాను. ట్విన్ సిటీస్‌లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు సంగీత పోటీలు నిర్వహించ బోతు న్నాను. కాబట్టి ఆ అమ్మాయి గురించి ఆలోచించే టైమ్ లేదు.

పోటీ రోజురానే వచ్చింది. నేను నిర్వాహకుడ్ని, నాకు తెల్సిన ముగ్గురు శాస్త్రీయ సంగీతంలో పండి తుడ్ని న్యాయ నిర్ణేతలుగా పెట్టాను.

బహుమతులు కాలేజీ, పాఠశాల విద్యార్థులకు వేరు వేరుగా ఉంటాయి.

పాఠశాల విద్యార్థీ విద్యార్థినులకు పోటీలు పూర్త య్యాయి. కాలేజీ విద్యార్థి విద్యార్థినులకు పోటీలు జరుగుతున్నాయి.

న్యాయ నిర్ణేతలకు కూల్ డ్రింక్స్ తెప్పిద్దామని, స్టేజీ మీద నుండి బయటకు వచ్చాను. మైకులో నుండి పాటలు విన్పిస్తున్నాయి. హఠాత్తుగా ఆగిపో యాను. కారణం రోజూ ఇంటి వద్ద విన్పించే పరిచ యమైన గొంతుక విన్పించింది. గబగబా లోపలికి వెళ్లాను. పాట పాడ్తున్న అమ్మాయి సురభి, నా పాత స్టూడెంట్, సురభి నా వద్దకు కీబోర్డు నేర్చుకుంటా నని వచ్చింది. రెండు నెలలు సరిగ్గా వచ్చింది. తర్వాత మానేసింది. ఆ తర్వాత ఇప్పుడే చూస్తు న్నాను.

కాని నాకు, సురభి ఇంత బాగా పాడగలదని తెలియదు.

మొదటి బహుమతి సురభికే వచ్చింది. బహు మతి తీసుకొని వెంటనే వెళ్ళిపోయింది.

ఆ రోజు ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులెవ్వరూ రాలేదు. నేనొక్కడ్నే కూర్చొని, కీ బోర్డు వాయిం చుకుంటున్నాను. 'నమస్తే మాస్టారు.'

గొంతుక విని, తల ఎత్తాను, సురభి నాకు సర్టి ఫికేట్ చూపించింది.

'నేను వ్రాసిందేగా' అన్నాను.

'అది కాదు సార్ మీకు గుర్తుందా? నేను ఒకే ఒక్కసారి, ఒకే ఒక్క పాట మీ ఇన్‌స్టిట్యూట్‌లో పాడాను.'

'అసలు నాకు పాటలంటే చాలా ఇష్టం. వింటాను పాడ్తాను కూడా కాని నేనెప్పుడూ నాలుగు గోడలమధ్యనే పాడుకునే దాన్ని, రెండో వ్యక్తి ఉంటే నాకు పాట సరిగ్గా వచ్చేదికాదు.

'నాకు తెలియకుండా బయట్నుంచి నా పాట విన్నవాళ్ళు నా గొంతుక శ్రావ్యంగా ఉంటుంద న్నారు.

'ఇన్‌స్టిట్యూట్‌లో మీరు పాట పాడమని అడి గారు. పాడే దాన్ని కాదు. కాని ఒక రోజు పాడాను. నిజమే ఆ రోజు ఇప్పటిలా పాడటం రాలేదు. ఒక విద్వాంసుని ముందు నెర్వస్‌గా ఫీలయ్యాను.'

'ఈ ప్రపంచంలో కొంతమంది నాలాంటి వాళ్లు ఉంటారు మాస్టారు. ఒంటరిగా ఉన్నప్పుడు పాడుకుంటారు కాని మనుష్యుల ముందు పాడలేరు.

'ఒక్కసారి పాట విన్నంతలో ఆ వ్యక్తి బాగా పాడగలడో లేడో అన్నది చెప్పలేము మాస్టారు.'

'జీవితంలో ఎప్పుడూ, ఎక్కడా నన్ను పాడవద్ద న్నారు. ఒక సంగీత టీచరుగా సలహా ఇవ్వవలసింది ఇదేనా? ఏదైనా లోటు ఉంటే అది సరిదిద్దుకోమని, ఎలా పాడ్తే బాగా పాడగలనో సలహాలు ఇవ్వాలి.'

'గొంతుక బాగుంటే సాధన చేస్తే వస్తుంది. ఎవరిదైనా గొంతుక మధురంగా ఉంటే వాళ్లని ప్రోత్సహిస్తే సాధన చేసి మంచి గాయకులు అన్పిం చుకుంటారు.'

'మధురమైన గొంతుక ఉండటం దేవుడిచ్చిన వరం. నిజంగా మీరు విద్యార్థులను ప్రోత్సహిస్తు న్నారా? పోటీలు నిర్వహించి, సంగీతంలో ప్రావీణ్యం ఉన్నవాళ్ళను ప్రోత్సహిస్తున్నానని మీరునుకుంటు న్నారు. ఇది ఆత్మ వంచన కాదా?'

'ఎవరిలోనైనా ఏ కళైనా ఉంటే దాన్ని ప్రోత్స హించాలి. కాని నిరుత్సాహ పరచకూడదు. ఏ కళ నైనా మనం ప్రోత్సహిస్తేనే దానికి దోహదం చేసి నట్లు.'

'మీరు నిర్వహించే పోటీలోనే పాల్గొని, మొదటి బహుమతి పొందాను.'

'మీరలా అన్న తర్వాత బాగా సాధన చేసి, మనుష్యుల ముందు పాడటం మొదలు పెట్టాను. పాడ్తూ పాడ్తూ ఉండగా నాలో ఉన్న నెర్వస్ ఫీలింగ్ పోయింది.'

'ఇప్పుడు నా గొంతుక విని, అందరూ మళ్ళీ వినాలనుకుంటారు చాలా మెచ్చుకుంటారు.'

'కరక్ట్‌గా చెప్పావు సురభి' అనుకున్నాను. ఇంకా చెప్తోంది.

'నాకు ఆత్మ విశ్వాసం పెరిగింది. మాస్టారూ నేను శాస్త్రీయ సంగీతం నేర్చుకోలేదు. ఏ పాట ఏ రాగమో, ఏ తాళమో తెలియదు. కాని తెల్సింది ఒక్కటే ఏ పాటైనా సాధన చేస్తే బాగా పాడలగనని.

'నేను ఎలా పాడ్తానో ఇప్పుడు తెల్సింది కదా, ఇంకెప్పుడూ ఎవ్వరినీ నిరుత్సాహ పరచవద్దు మాస్టారూ. కాని మీరా రోజు నిరుత్సాహపరచడమే నాకు ఇన్‌స్పిరేషన్ అయ్యింది.' అని చెప్పి వెళ్ళిపో యింది.

'సురభీ ఎంత బాగా చెప్పావు. నిజంగా నాలో అహంకారం ఉండేది. నా అంత బాగా ఎవ్వరూ పాడలేరని నాకు నిజంగా గుణపాఠం నేర్పావు.

'ఏ మాత్రం గొంతుక మధురంగా అన్పిస్తే తప్పక ఎవ్వరికైనా ప్రోత్సాహమిస్తాను' అనుకు న్నాను.

సంగీత ప్రియులకు ఈ కథ అకితం. ❋